# చోర్ చోర్

అదొక వింత ప్రపంచం. బయటి వాళ్ళెవరికీ అర్థంకాని ప్రపంచం. గేటుదాటి లోనికి అడుగు పెడితే అంతా గజిబిజిగా, అస్తవ్యస్తంగా, తలాతోక లేనివ్యవహారంలా కనిపిస్తుంది. కొంత నాజూగ్గా, చాలా వరకు అనాగరికంగా, గందరగోళంగా మొరటుగా కనిపిస్తుంది. అదే సికిందరాబాద్‌లోని మోండా మార్కెట్.

అక్కడి మనుషులు వ్యాపారం చేస్తారంటే నమ్మబుద్ధికాదు. కాని అక్కడ జరిగే వ్యాపారం మరెక్కడా జరగదు. తెలంగాణ ప్రాంతంనుంచేగాక తెనాలి, గుడివాడ లాంటి సుదీర ప్రాంతాల నుంచి వ్యాపారరీత్యా అక్కడికొస్తారు. అక్కడ కనిపించే వేగం, మనుషుల తొక్కిడి... పోటీ, ఒకర్నిమించి ఒకరు సరుకులమ్ముకోవాలని మొద్దం—ఈ క్రమంలో అందినంత వరకు వెనకేసుకోవాలన్న ఆరాటం ప్రతివాడి కళ్లల్లోనూ మాదొమ్ము...

ఈ మోండా మార్కెట్‌లో కూరగాయలు, పళ్ళు పప్పులు, ఉప్పులు వ్యాపారమే గాకుండా వీటికి మూలమైనది ధనం. ఆ ధనంతో వడ్డీ వ్యాపారం జరుగుతుంది. అలా చేసేవాళ్ళలో ఘనశ్యామ్ ఒకడు. నిజానికి ఘనశ్యామ్ వడ్డీవ్యాపారి అంటే ఎవరూ నమ్మరు. ఆయన, అందరూ వడ్డీ వ్యాపారస్తుల్లా, ముఖ్యంగా గుజరాత్ మరి ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వాళ్లలా గాఢ రంగుల్తో సున్నాలు వేయించి, ''శుభ్, లాభ్'' అనే హిందీ అక్షరాల మధ్యన ఓ తెల్లటి పరుపుమీద, గాంధీ టోపీ ధరించి, పంచెకట్టుకుని, పాన్ నములుతూ కని పించే మార్వాడీ సేట్ల మాదిరి కనిపించడు.

ఘనశ్యామ్ మార్వాడీ అయినప్పటికీ అలా కనిపించడు. ఆయన మామూలుగా ప్యాంటు, చొక్కా, చేతికి ఓ పాతకాలపు గడియారం, కాళ్ళకు మామూలు చెప్పులు వేసుకొని ఓ ఇనుపు కుర్చీమీద ఏం పని లేని 'బేకారి' వానిలా కూర్చుంటాడు.

విచిత్రమేమిటంటే ఏమి పనిలేని బేకారిలా కనిపించే ఘనశ్యామ్, సోమరిలా కనిపించే ఆ వ్యక్తి ఆ మోండా మార్కెట్‌లో అందరికన్నా ఎక్కువ వ్యాపారం చేస్తాడు.

వ్యాపారమంటే అతని దగ్గర వస్తువులు ఏమీ కనిపించవు. గుమస్తాలు కనిపించరు. గోడలు పెచ్చులూడి, నేల గుంతలుపడి రంగులు, సున్నం నోచుకోని ఆ నాలుగు గోడల మధ్యన ఇనుప కుర్చీపై కూర్చుని ఎప్పుడూ ఆలోచిస్తూ కనిపిస్తాడు. ఆ పాత కుర్చీ కాకుండా ఓ మామూలు పరుపు—ఇంకాస్త లోపలికి, మూలకు ఓ పాతకాలపు సేఫ్—పరుపు దగ్గర్లో ఓ చిన్న స్టూల్‌పై ఫోన్ కనిపిస్తాయి...

ఆయన చేతుల మీదుగా సరుకులు, రూపాయలు రావడం, పోవడం ఏదీ కనిపించదు. అయితే అప్పుడప్పుడు మాత్రం ఫోన్ మోగితే వెళ్లి మాట్లాడతాడు. అంతే!

అతను చేసే పనల్లా అదే. తాను మాత్రం ఎవరికీ ఫోన్ చేయడు. అనవసరంగా కాల్స్ ఎందుకు దండగ చేయాలని అనుకుంటూ చేతివేళ్ళు విరుచుకుంటూ, అట్లా విరువగా వచ్చిన శబ్దాన్ని గుణించుకుంటూ వుంటాడు.

ఎవరైనా అవసరం పడి ఫోన్ చేయడానికి వస్తే ముందుగా రూపాయిన్నర ఆ మురికి పరుపుపై పెట్టి రిసీవర్ పట్టాలి. అదీ రూలు—తరచూ ఫోన్ అవసరమయ్యే వాళ్ళందరూ ఆ రూలుకు అలవాటు పడ్డారు. వాళ్ళు ఫోన్ చేసినా మూడునాలుగు నిముషాలకు మించి మాట్లాడకూడదు. ఐదు నిముషాలు దాటిందంటే మరో రూపాయిన్నర అక్కడ పెట్టాల్సిందే. ఎవరైనా రిసీవర్ ఎత్తగానే తన దృష్టి చేతికున్న పాత గడియారం పైకి పోతుంది. చెవులు డయిల్ చేస్తున్న అంకెల మీదికి వెళతాయి. నిజానికి ఆ ఫోన్‌కు ఎస్.టి.డి. కనెక్షన్ లేకపోయినప్పటికీ ఆ భయం వుంది.

చాలామంది ఆ దుకాణంలోకి అడుగు పెట్టాలంటే అదోరకంగా, దివాళా తీసిన వాతావరణం కనిపిస్తుం దని పోరు. అయితే ఫోన్ అవసరం కొద్దీ కొంతమంది తప్పనిసరిగా పోతారు.

అలా రెండురోజుల కొకసారైనా ఫోన్ కోసం జనార్థన్ వస్తాడు. చాలా వలాకీగలవాడు, మాటకారి, కూరగాయల వ్యాపారం చేస్తాడు. ఎప్పుడు ఒకదగ్గర స్థిరంగా నిలవకుండా వ్యాపారం చేస్తూ వుంటాడు.

పహిల్వాన్‌లా కాస్తలావుగా, ఎత్తుగా వుండే జనార్థన్ మాట్లాడితే ప్రవాహంలా వుంటుంది. హిందీ, ఉర్దూ అనర్గళంగా మాట్లాడుతూ వుంటాడు. నిజానికి జనార్థన్ పైకి కనిపించేంత వయసుకాదు.



ఆయన ముఖంపై లొపు మాత్రమే వుంటాడు. మరుగ్గా, చాకులా కనిపిస్తాడు. కొంతకాలం జులాయిగా తిరిగాడని అంటూ వుంటారు.

ఎందుకో ఘనశ్యామ్ పద్ధతి అతనికి నచ్చలేదు. అలా సోమరిగా, వేళ్ళు విరుచుకుంటూ కూర్చోవడమూ నచ్చలేదు. క్రమంగా ఘనశ్యామ్ అంటేనే నచ్చకుండాపోయింది. కాని ఫోన్ కోసమైనా అక్కడికి పోవాలి. తప్పదు. అలా పోతూనే అతనిపై ఓ కన్నేసి వుంచాడు.

ఘనశ్యామ్ తన ఫోన్ ఫ్రీకాల్స్ అన్నీ ఆ విధంగా

తృప్పల నరసింహం



సద్వినియోగ (లాభ) పర్చుకోవడం తల్చుకుంటే సంతోషమనిపిస్తూ వుంటుంది.

నిజానికి ఘనశ్యామ్ ఆ దుకాణాన్ని కూడా చాలా విచిత్రమైన పరిస్థితుల్లో సంపాదించాడు. ఆ దుకాణం యజమాని ఒకప్పుడు ఓ వెలుగు వెలిగి మోండా మార్కెట్‌ను ప్రకాశింపజేశాడు. అయితే తన భాగస్వామి చేసిన ద్రోహంవల్ల చివరకు చిప్ప చేతికి మిగిలింది. గుడిని మింగే వాళ్ళే కాదు—గుడితోపాటు గుళ్ళోని లింగాన్ని కూడా మింగే వాళ్ళుంటారు మరి అక్కడ...

అదో అలాంటి స్థితిలో ఆ ఆసామి ఘనశ్యామ్ దగ్గర కొంత డబ్బు తీసుకున్నాడు. దుకాణాన్ని 'రైన్' పెడితే గాని ఆ డబ్బు ఇవ్వలేదు ఘనుడు ఘనశ్యామ్. పరువు కోసం అలాగే అప్పుచేసి వ్యాపారం కొనసాగించాడు ఆయన. ఒకసారి పరపతి పోయాక వ్యాపారం ఎలా జరుగుద్ది? దాంతో అప్పుచేసిన డబ్బు పోయింది. అంతా పోయింది. చేసేదిలేక 'సమయం బాగులేదు' అనుకొని ఆయనగారు చేతులు కట్టుకుని యింట్లో కూర్చున్నాడు. ఘనశ్యామ్ 'గారు'. ఆ దుకాణంలోకి మారారు. ఆ విషయం తలచుకున్నా ఆయనకు సంతోషమనిపిస్తూ వుంటుంది. అదృష్టముంటే నడిచొచ్చే కొడుకుపుడతాడని ఓ సామెత. ఆ సామెత అన్నా ఆయనకు మహా సంతోషం. అలా ఆయన మూడు నాణేలు, ఆరు నోట్లుగా వర్ధిల్లుతున్నాడు.


ఓనాడు ఉదయం పదిన్నర ప్రాంతంలో మోండా మార్కెట్ క్రిక్కిరిసివుంది. అదో వింత ప్రపంచంలా, అరుపులు, కేకలు, పిలుపులతో సందడిగా వుంది. లారీలు, బండ్లు, మనుషులు కాలుతీసి కాలు వేయ రాకుండా వుంది ఆరోజు "డబల్ మార్కెట్".

ఘనశ్యామ్ దుకాణంలో ఫోన్ మోగింది. ఘనశ్యామ్ మెల్లిగా కుర్చీమీద నుంచి లేచి, రిసీవరెత్తి మాట్లాడాడు. రెండు నిముషాలుమాట్లాడిఫోన్ పెట్టేసాడు. తరువాత మొలదారానికి వున్న తాళం చెవిని బయటకు తీసి అటూ, ఇటూ గమనించి సేఫ్ తెరిచాడు. బాంకు సీళ్ళతో కొన్ని, బాంకు సీళ్ళు సీలు లేకుండా కొన్ని రూపాయల కట్టలు వున్నాయి. వాటిని చూస్తూ వున్నాడు.

ఫోన్ కోసం జనార్ధన్ అప్పుడే అక్కడికి వచ్చాడు. ఘనశ్యామ్ అతన్ని చూడలేదు. జనార్ధన్ రూపాయల నోట్లను—ఘనశ్యామ్‌ని గమనించాడు. అంతే మెరుపు వేగంతో సేఫ్ దగ్గరికెళ్ళి ఓ చేత్తో ఘనశ్యామ్ మూతి మూసి, మరో చేత్తో రూపాయల కట్టలను తీసుకుని తన చేతిలోవున్న బ్యాగ్‌లో వేసుకుని నాలుగు అంగల్లో బయటపడ్డాడు. ఇదంతా రెండుమూడు క్షణాల్లో జరిగిపోయింది. ఆ వింత ప్రపంచంలో, ఆ తొక్కిడిలో జనార్ధన్ కలిసిపోయాడు.

ఘనశ్యామ్ తేరుకొని "చోర్ చోర్...." అని అరిచేసరికి—ఆ అరుపు విన్నవాళ్ళు ఎవరూ ఆమాట నమ్మలేక పోయారు. కాని దుకాణంలోకి వచ్చి సేఫ్‌ని చూశాక నిజమే అనుకున్నారు. దాంతోపాటు ఆ చోర్ ఎవడో అదృష్టవంతుడురా అనికూడా వ్యాఖ్యానించారు. ఘనశ్యామ్ మాత్రం తెల్లమొహం వేశాడు. ●

## విన్నావా! ముళ్లపూడి వెంకటరమణా



పన్నీట జలకమాడే
మన్నీల కదేల పంది మాంసము రుచివే
మన్నమరేమన్నాడో
విన్నవా ముళ్లపూడి వెంకట రమణా!
కన్నాలు తవ్వి ధనమును
ఖిన్నుల కందించే తాన కించను డయ్యున్
మున్నా శర్విలకుని కథ
విన్నవా ముళ్లపూడి వెంకట రమణా!
ఉన్నాడో? లేడో? శ్రీ
మన్నారాయణుడు, కాని మనవాడికి స్టా
లిన్న భగవంతుండట
విన్నావా ముళ్లపూడి వెంకటరమణా
జిన్నాకూ_గాంధీజీ
కెన్నో పోలికలు కలవని యెట్లనలో
నున్న తేడల్లా యొక్కడే
విన్నావా ముళ్లపూడి వెంకట రమణా
జిన్నా షాహి నిషాలో
ఉన్న నిషానెత్తికెక్క హోణులు పాకీ
స్థాన్నీదేనన్నారట
విన్నావా ముళ్లపూడి వెంకట రమణా!

అబ్బూరి రామకృష్ణారావు